


## ఈటల రాజేందర్ వాహనాన్ని తనిఖీచేసిన పోలీసులు


ఈటల వాహనాన్ని తనిఖీచేస్తున్న దృశ్యం

**ములుగు, నవంబర్ 3 (ప్రభాతవార్త):** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. సిద్దిపేట జిల్లా సరిహద్దు వంటిమామిడి వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద సామాన్యులనే కాకుండా ప్రజాప్రతినిధుల వాహానాలను సైతం తనిఖీలు చేయడానికి పోలీసులు వెనుకా డడంలేదు. శుక్రవారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న క్రమంలో ఆయన వాహనాన్ని ఎన్నికల సిబ్బంది, పోలీసులు కలిసి తనిఖీ చేశారు. ఈటల రాజేందర్ పోలీసులకు పూర్తిగా సహకరించారు.

## పోలీసు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్‌పి


పోలీసు శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చెన్నూరి రూపేష్

**కంది, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేగంపేటలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్‌పి సిహెచ్ చెన్నూరి రూపేష్ పరిశీలించారు. శిక్షణ కేంద్రం పరిసరాలను, మైదానాన్ని, బ్యారక్స్, తరగతి గుదుల, భోజనశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రూపేష్ మాట్లాడుతూ త్వరలో కొత్త బ్యాక్ బేసిక్ ట్రైనీలో భాగంగా ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లు హాజరా వుతున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా తగు ఏర్పాట్లు చేయాలని బాధితులకు సూచిం చారు. శిక్షణ పొందేందుకు వచ్చిన రిఫ్రెషింగ్, బేసిక్ శిక్షణ ఇచ్చేందుకు సిద్దంగా ఉండలని ఎస్‌పి సూ చించారు. డీటిసి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఎస్‌పి వెంట డిటిసి ప్రిన్సిపాల్, అదనపు ఎస్‌పి రాములు నాయక్, అసిస్టెంట్ డ్రిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్ఐ హన్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# స్ట్రాంగ్ లీడర్లు ఉండగా రాంగ్ లీడర్లు దండగ

**-తెలంగాణ ద్రోహులు ఒక్కటవుతున్నారు**
**-కార్యకర్తలతో మంత్రి హరీష్‌రావు**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త:** అభివృద్దిని కాంక్షించే సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లాంటి స్ట్రాంగ్ లీడర్లు ఉండగా రాంగ్ లీడర్లు (బిజెపి, కాంగ్రెస్) ఎందుకని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అన్ని సర్వేలు బిఆర్ఎస్ హాట్రిక్ సాధిస్తోందని అంటున్నాయని గుర్తు చేశారు. చింత ప్రభాకర్ సునామీకి జగ్గారెడ్డి కొట్టుకుపోవడం తథ్యమన్నారు. 5 ఏండ్లలో జగ్గారెడ్డి ఒక్క ఊరుకు కూడా రాలేదని వాపోయారు. కష్టసుఖాల్లో, కరోనా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉన్న చింత ప్రభాకర్‌ను ఆశీర్వదించాల్సిన అవ సరం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. తెలంగాణ ద్రోహులు అంతా ఒక్కటవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్‌కళ్యాణ్ బిజెపితో చేతులు కలిపారని విచారం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఓ క్రిమినల్ అని, ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్నారు. రేవంత్‌రెడ్డి ఖైదీ నంబర్ 4170 అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ఒక్కటయ్యారని పేర్కొన్నారు. బట్టేబాజ్ జగ్గారెడ్డి మాటలకు ప్రజలు మోసపోవద్దని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్, ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు నగదు పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

**బెజ్జంకి, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్నికల దృష్ట్యా మండలంలోని పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో గల రాజీవ్ రహదారిపై ఎస్ఐ నరేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వాహానాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారును తనిఖీ చేయగా రూ.28 లక్షల 50 వేలు పట్టుబడ్డాయి. నగదుకు సంబంధించి ఎలాంటి ప త్రాలు, ఆధారాలు లేకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అధారాలు, అనుమతులు లేకుండా 50 వేలకు పైగా నగదును తమ వెంట తీసుకెళ్లారాదన్నారు. తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, పిసిలు బాలరాజు, రవి, సంతోష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతోనే బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్

**-రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు**


బిఆర్ఎస్ బూత్ లెవల్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగిన అభివృద్దినే బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్‌కు సహకరిస్తాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశానికి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అన్ని సంస్థల సర్వే రిపోర్టులు బిఆర్ఎస్‌కే అధికారం అని చెబుతున్నాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ మారు 10కి 10 స్థానాల్లో బిఆర్ఎస్ జండాలు ఎగురనున్నాయన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉస్మానియా విద్యార్థులను అవమానపర్చడం తగదని హెచ్చరించారు. కొనింటి మాణిక్‌రావును రెండవ మారు శాసన సభ తలుపులు తట్టేలా ఆశీర్వదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, జడ్పీటిసి వినీల నరేష్, నాయకులు షేక్ ఫరీద్, మంకాల్ సుభాష్, తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు జిల్లాలో రెండు నామినేషన్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసన సభ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో జిల్లాలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక నియో జకవర్గాలలో మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖ లు కాలేదు. గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రం సిఎం కెసిఆర్‌పై పోటీ చేయడానికి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. తమిళనాడు రాష్ట్రం సేలం వాసి డాక్టర్ పద్మరాజన్ నామినేషన్ దాఖాలు చేశారు. అలాగే సూర్యపేట జిల్లాకు చెందిన సపవత్ సుమన్ రెండు సెట్ల నామినేషన్లు దాఖాలు చేశారు. కాగా డాక్టర్ పద్మరాజన్ గతంలో సైతం పలు చోట్ల 236 సార్లు నామి నేషన్లు దాఖాలు చేశారు. నామినేషన్ దాఖాలు చేసే కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పరిశీలన

**సంగారెడ్డి బ్యూరో నవంబరు 3,ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు శుక్రవారం సంగారెడ్డి నియోజకవర్గం స్థానానికి మూడు నామీనేషన్లు దాఖలయ్యాయని సంబందిత అధికారులు తెలిపారు. దొడ్డ వెంకటేస్ ప్రజాతెలంగాణపార్టీ తరపున, తుమ్మలపల్లి పృధ్వీరాజ్, పట్లోల్ల సంతోష్‌రెడ్డిలు స్వతంత్ర అభ్యర్థులుగా నామీనేషన్లు దాఖలు చేశారు.

**నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

శుక్రవారం ప్రారంభమైన మొదటిరోజు నామీనేషన్ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ పరిశీలించారు. సంగారెడ్డి, పటాన్‌చెరువు నియెజరవర్గల రిజర్నింగ్ అదికారులకేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణల ఏలాంగి పోరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రిటర్నింగ్ అధికారి రవీందర్‌రెడ్డి, పోలీస్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.


నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్

**సోషల్ మీడియా కేంద్రంను సందర్శించిన పరిశీలకులు**

సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా సెల్, ఎంసిఎంసి, కేంద్రాన్ని జిల్లా గ్రీవెన్స్ సెల్, ఎంసిసిసెల్‌ను ఎన్నికల పరిశీలకులు సందర్శించారు. శుక్రవారం జిల్లాకు చేరకున్న వ్యవ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి, మరియు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆదనపు కలెక్టర్లు, ఆయా నోడల్ అధికారులు, సహయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీంతో సమావేశమయ్యారు.


అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడి చేసి స్వాధీనం చేసుకున్న సిలెండర్‌లు

# అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై సిసియస్ దాడులు

**163 సిలెండర్‌లు స్వాధీనం, ఇద్దరిపై కేసు**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త:** అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై సిసిఎస్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 163 సిలెండర్‌లను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ ఆదేశాల మేరకు నమ్మదిగిన సమాచారం మేరకు ముత్తంగిలోని సాయిప్రియ కాలనీలో మదిరె రవీందర్, ఉపసాల గోపాల కృష్ణలు అక్రమంగా గ్యాస్ ఫిల్ చేస్తున్న కేంద్రంపై దాది చేశామన్నారు. దాడిలో చిన్ని సిలెండర్‌లు 100, కమర్షియల్ సిలెండర్‌లు ఖాళీవి 37, నింపిన కమర్షియల్ సిలెండర్‌లు 13, డోమెస్టిక్ సిలెండర్‌లు ఖాళీవి 6, నింపినవి 3, వేయింగ్ మిషన్లు 2, రీఫిలింగ్ పైప్స్‌లు 2, 2100 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రూపేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను, నిబంధనలకు వ్యతిరేకంగా కార్యక్రలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలు, అసాంఘీక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు గుర్తించిన వారు 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్‌పి రూపేష్ వివరించారు.

# మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులుగా సంజయ్ కుమార్

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా**


ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, నవంబర్3 ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2007 బ్యాచ్‌కు చెందిన సంజయ్ కుమార్‌ని 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం, 37-నర్సాపూర్ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకుడిగా నియమించబడ్డారని, ఆయన గురువారం జిల్లాకు చేరుకున్నారని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవ పరిశీలకుల మొదటి పర్యటన 03-11-2023 నుండి 05-11-2023 వరకు ఉంటుందని, రెండవ పర్యటన 09-11-2023 నుండి 15-11-2023 నుండి పోలింగ్ పూర్తి అయ్యేవరకు ఉంటుందని తెలిపారు. వ్యవ పరిశీలకుడి బస ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, సూట్ నెం.1 లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణ ఎన్నికలు-2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వ్యయ సంబంధిత విషయాలపై ఏదైనా ఫిర్యాదు ఉంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు క్రింద పేర్కొన్న చిరునామాలో ప్రతిరోజూ సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య ఆయనను కలవవచ్చని తెలిపారు. అధికారిక సెల్‌ఫోన్ 9177030321 నంబర్‌ను అందజేశారు. ఆయనకు జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ కృష్ణమూర్తిని లైజన్ ఆఫీసర్‌గా నియమించినట్లు తెలిపారు. లైజన్ ఆఫీసర్ నెంబర్‌ను 9885656336 అందజేశారు.

**ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్**

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను వ్యయ పరిశీలకులు సంజయ్ ఉమార్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు. జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సీ విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నోడల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఎల్‌డీఎం అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్దమొత్తంలో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు, జీఎస్‌టీ అకౌంట్‌లా వివరాలు, ఇప్పటి వరకు సీజ్ అయినా డబ్బు, మద్యం, నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని బిఆర్ఎస్‌ను ఓడించండి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్**


ఎన్నికల ప్రచారంలో పొన్నం ప్రభాకర్‌గౌడ్

**అక్కన్నపేట, నవంబరు3, ప్రభాతవార్త** ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వార ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున అక్కన్నపేట మండలంలోని టేకులతండా, మంచినీళ్లబండ, కేశవాపూర్, గొల్లపల్లి, మల్లంపల్లి, వెరాత్కులపల్లి, పెద్దతండా , పంజాగుట్టతండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసే మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి అందజేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటి సాధించుకున్న ప్రత్యేక తెలం గాణలో బిఆర్ఎస్ పార్టీ 9ఏండ్లు అధికారంలో ఉండి అభివృద్ది చేయలేకపోగా కనీసం ఇచ్చిన హామీలు సైతం అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ది చెందాలంటే రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుం దన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని వారి మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు ముకుందరెడ్డి, ఐలయ్య, కుమార్, బుర్ర ప్రభాకర్‌తో పాటు మాజీ ఎంపిటిసి మ్యాక రమేష్, యూత్ అధ్యక్షులు పాండ్రాల దామోదర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేత

**ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామవళిని పాటించాలి**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 4 నియోజకవర్గాలలో శాసన సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 3 నుంచి ప్రారంభమైందని ఈ ప్రక్రియ ఈనెల 10 వరకు కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అన్నారు. నామినేషన్ ఉపసంహారణ త ర్వాత రెండో రాండమైజేషన్ నిర్వహించి ఉద్యోగులకు ఈవీఎంను కేటాయిస్తామన్నారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు నామినేషన్ వేసిన అభ్యర్థి 24 గంటల్లో అఫిడవిట్ అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. అఫిడవిట్లో పోలీసు కేసులు, కోర్టు శిక్షలు, అర్థిక పరిస్థితి, విద్యా అర్హతలు పొందుపర్చాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఎలక్షన్ పోలింగ్ వరకు మూడు రోజుల వారి క్రిమినల్ కేసులను పత్రికల్లో ప్రచురించాలన్నారు. ఓటర్ల వివరాలను తెలుసుకోవడానికి కలెక్టరేట్‌లో 1950 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని టోల్ ఫ్రీ నంబరు 24 గంటలు పని చేస్తుందన్నారు. ఎంసిసి టీం, ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించే వారిపై చర్యలు తప్పవన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా పౌరులు ఎవరైనా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు నని తెలిపారు. ఈసీఐ నిబంధన మేరకు ఈ సారి 80 యేండ్లు నిండిన వారికి, 40 శాతం దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ పద్దతి ద్వారా ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నామినేషన్ దాఖాలు చేసే సమయంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామవళి నిబంధనలు పాటించాలన్నారు. సీపీ శ్వేత మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. నామి నేషన్ కేంద్రాలలోకి అభ్యర్థితో కలిపి మొత్తం 5 గురు వ్యక్తులు, 3 వాహానాలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మెద్దాన్నారు.

**ఎన్నికల వ్యయ పరిశీలక అధికారుల నియామకం**

జిల్లాలోని దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్‌లో నియోజకవర్గాలకు ఇద్దరు వ్యయ పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలకు ఎ.వెంకటేష్‌బాబు, సిద్దిపేట, హుస్నాబాద్ నియోజకవర్గాలకు వివేక్ కుమార్ సిన్హాలను నియమించారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశా ంత్‌జీవన్‌పాటిల్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలక అధికా రులకు మార్యద పూర్వకంగా కలిశారు. ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని వివరించారు.

# నర్సాపూర్‌లో కాంగ్రెస్, బిజెపిలకు అసమ్మతి పోరు

**బిఆర్ఎస్ పార్టీలో సమ్మతి రాగం**

**నర్సాపూర్, నవంబర్ 3.ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగనున్నఅసెంబ్లీ ఎన్ని కల నేపథ్యంలో శుక్రవారం నుండి నామినేషన్‌ల పర్వం ప్రారంభమైంది. ఈ మేరకు నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు అసమ్మతి పోరు నడుస్తుంది. అసమ్మతి నాయకులతో టకెట్టు పొందిన అభ్యర్థులకు అసమ్మతి నేతల తీరు తలనొప్పిగా మారింది. నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం నలుగురు అభ్యర్థులు కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, రవిందర్‌రెడ్డి లు టికెట్టు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలించిన అనంతరం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టును ఖరారు చేసింది. ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ టికెట్టు ఇవ్వడంతో గాలి అనిల్‌కుమార్, ఆంజనేయులుగౌడ్, రవిందర్‌రెడ్డిలతో పాటు ఇతర నాయకులు అసమ్మతి రాగం అందుకున్నారు. ఈమేరకు ఆవుల రాజిరెడ్డి కి నర్సాపూర్ టికెట్టు ఎలా ఇస్తారని అసమ్మతి నాయకులు విలేకరుల సమావేశాలు నిర్వహించి ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్టు ఎలా ఇస్తారంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ అసమ్మతి కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో నానా హంగామా సృష్టించి ఒకరైతే పెట్రోల్ పోసుకొని నిరసనవ్యక్తం చేశారు..ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్టును అదేవిదంగా కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ నుండి రెబల్ అభ్యర్థిని నిలబెట్టి ఎన్నికల బరిలో నిలుపుతామని వారు హెచ్చరించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిస్టానం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీంతో నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి ప్రచారం చేయ్యాలా, అసమ్మతి నాయకులను బుజ్జగించాలోఎటు తేల్చలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి. అయినా ఆవుల రాజిరెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇదిలా వుండగా నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే టికెట్టు కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, మురళీ యాదవ్‌లు దరకాస్తు చేసుకున్నారు. అయితే బిజెపి అధిష్టానం ఈ దరఖాస్తులు పరిశీలించిన అనంతరం నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ అయినా ఎర్రగొల్ల మురళీయాదవ్‌కే నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే టికెట్టును కేటాయించడం జరిగింది. దీంతో టికెట్టు ల కోసం దరకాస్తులు చేసుకున్న సింగాయిపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి లు అసమ్మతి రాగం ఎత్తుకొని మురళీయాదవ్ కు ఏవిదంగా టికెట్టు ఇస్తారని వారూ ఆందోళన చేపట్టారు. నిన్నమొన్న బిజెపి పార్టీలో చేరిన మురళీయాదవ్ కు ఎలాఇస్తారని పేర్కొంటు హైద్రాబాద్‌లోని బిజెపి ధ్రధాన కార్యాయలం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి మురళీయాదవ్ బిజెపి పార్టీ టికెట్టును మార్చాలంటు బీష్మించుకూర్చున్నారు. మురళీయాదవ్‌ను అలాగే ఎన్నికల బరిలో కొనసాగిస్తే ఆయనకు తాము మద్దతు ఇవ్వమని ఖరాఖండిగా చెబుతున్నారు. అయినా బిజెపి అధిష్టానం స్పందించకపోగా మురళీయాదవ్ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాగా నర్సాపూర్‌లో కాంగ్రెస్, బిజెపి ఈ రెండు పార్టీలకు అసమ్మతి పోరు తారాస్థాయికి చేరుకుంది. అయితే బిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి లు దరఖాస్తులు చేసుకోగా ఎట్టకేళకు సునీతాలక్ష్మారెడ్డి కి బిఆర్ఎస్ అధిష్టానం నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్టు లబించింది. కాగాఎమ్మెల్యే మదన్‌రెడ్డి అనుచరులు మదన్‌రెడ్డ కే టికెట్టు ఇవ్వాలని నిరసనలు, ధర్నాలు చేసినా, శత విదాల ప్రయత్నాలు చేసినా లాబం లేకుండా పోయింది. ఈమేరకు బిఆర్ఎస్ అగ్రనేతలతో కలిసి సిఎం కెసిఆర్ మదన్‌రెడ్డికి మెదక్ ఎంపి టికెట్టు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఈ సమస్య సద్దుమణిగింది. ప్రస్తుత్తం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిలు కలిసి నర్సాపూర్ నియోజకవర్గంలో విస్తృతంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని సాగిస్తున్నారు. అయినప్పటికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వర్గీయులు నివురు గప్పిన నిప్పులా అసమ్మతిలోనే ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. కాగా కాంగ్రెస్, బిజెపి పార్టీల అసమ్మతి పోరు ఎక్కడి వరకు పోతుందో వేచి చూడాల్సిందేమరి

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థిని మార్చాలంటూ విలేకరుల సమావేశంను నిర్వహించిన అసమ్మతి కాంగ్రెస్ నాయకులు (ఫైల్)





నర్సాపూర్ బిజెపి అభ్యర్థిని మార్చాలంటు హైద్రబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు ధర్నా చేసిన అసమ్మతి బిజెపి నాయకులు (ఫైల్)


మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు

## తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### మెదక్ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్

**రామాయంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆపార్టీ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి పనులు మేము చేసి చూపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులను ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గం నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి, తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిటీసీ నాగులు,నాయకులు సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భైరం కుమార్, సాగర్, అల్లాడి వెంకటేష్, అశోక్, సుంకోజు దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు వివిధ గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల గొడవ...**

శుక్రవారం రామాయంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు స్థానిక దళితవాడ నుంచి ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తుండగా కొంతమంది టీఆర్ఎస్ నాయకులు బైకులు అడ్డుపెట్టి ఆయన ప్రచారాన్ని అడ్డుకోవడానికి చూడడంతో ఇరు పార్టీల మధ్య కొంతసేపు వాగ్వాదం నెలకొంది. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్దతిలో, శాంతియుతంగా ప్రచారం చేసుకుంటున్నామని, అనవసరంగా అధికార పార్టీ నాయకులు తమ సహనాన్ని పరీక్షించవద్దని కోరారు. మెదక్‌లో తమ మీటింగ్‌కు లక్షల మంది ప్రజలు కదిలి వచ్చారని, శాంతి భద్రతలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు విఘాతం కలిగిస్తున్నారని, వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలుసుకొని సకాలంలో పోలీసులు అక్కడికి చేరుకొని టీఆర్ఎస్ నాయకులను అక్కడినుండి పంపించి వేశారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కారు


సునీతారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ముఖ్య నాయకులు

**శివ్వంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతారెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ ఇప్పటి నుండే దూసుకుపోతున్నారు. మొదటి రోజు బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు. అదేవిధంగా పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వేదికల పైనుండి ప్రజలకు స్పష్టంగా వివరిస్తున్నారు. వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునితారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి కేసీఆర్ ప్రభుత్వానికి మూడోసారి అవకాశంకల్పించాలని, అప్పడే పూర్తిగా బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి సునితారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ అంటున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులతో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రచారాన్ని మొదలుపెట్టారు. పార్టీ అభ్యర్థి సునితారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఇద్దరూ కలిసి అందరినీ కలుపుకొని ఎన్నికల ప్రచారం మరింత ఉదృతం చేయనున్నట్లు తెలుస్తుంది. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, లాయక్, యాదాగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొంటున్నారు.

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన సర్పంచి, ఎంపిటిసిలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటెల రాజేందర్

**మనోహరాబాద్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేశం ముదిరాజ్, కాళ్లకల్ ఎంపీటీసీ నత్తి లావణ్య దంపతులతో పాటు పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు శుక్రవారం బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన నత్తి బాల్‌రాజ్, నరేష్‌గుప్త, కుమ్మరి నాగరాజు, నత్తి యాదగిరితో పాటు పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వర్గంటి రామ్మోమన్ గౌడ్, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి, కుమ్మరి కృష్ణ, ప్రభాకర్‌గౌడ్, కొత్తూరి మల్లేష్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## బిజెపి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

**పెద్దశంకరంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిజెపి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటి ప్రచారం చేపట్టాలని, కేంద్రం అందిస్తున్న పథకాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుధాకర్, నాయకులు శ్రావణ్, దమ్ము సాయిలు, కృష్ణ, అనిల్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్

# ఆరు గ్యారంటీ పథకాలతో బిఆర్ఎస్‌కు గుబులు

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నర్సారెడ్డి

**జగదేవ్‌పూర్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల మేనిఫెస్టోతో బిఆర్ఎస్‌కు గుబులు పుట్టిందని ఆ పార్టీ గజ్వేల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం జంగంరెడ్డిపల్లి, తీగుల్‌నర్సాపూర్, అంతాయగూడ, చాట్లపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500, రూ.500లకే గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తామని, రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంట కొనుగోలులో రూ.500 క్వింటాల్‌కు బోనస్ ప్రకటిస్తామని, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ కింద ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు, ఉద్యమకారులకు సైతం 250 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షలు విద్యాభరోసా కల్పిస్తామని, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్‌తో పాటు రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అందిస్తామన్నారు.

ఈ ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలుచేసి పేదల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్ బత్తుల మల్లేశం, మాజీ పిపిఎస్ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, బీరయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

# కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, నవంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే భారాస ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖాజాపూర్‌తండా, ఖాజాపూర్, కుమ్మరిపల్లి, రామాయపల్లి, శాలీపేట, చెన్నాయిపల్లి, వెంకట్‌రావుపల్లి, మదూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. అధికారంలోకి రాగానే 400కే వంటగ్యాస్, ప్రతి గ్రామంలో స్త్రీ శక్తి భవనాన్ని, పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించి పట్టా పాస్ పుస్తకాలను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 93లక్షల తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు 5 లక్షల బీమాను అందిస్తామన్నారు. అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు ఓటు వేసి అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. నియోజకవర్గంలో 51 వేల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రెండు సార్లు మైనంపల్లి హనుమంతరావును ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని గాలికొదిలేసి మల్కాజ్‌గిరికి వెళ్లిపోయారన్నారు. ఆయనకు కేవలం తిట్లు, ఒట్లు, ఝూటామాటలు ఈ మూడు మాత్రమే వస్తాయన్నారు. మైనంపల్లి రోహిత్‌ను గెలిపించాలంటూ నియోజకవర్గ ప్రజలపై కపట ప్రేమను కురిపిస్తున్నారని, ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువులకొరత, గుక్కెడు నీళ్లు కావాలంటే రోడ్లెక్కి ధర్నా చేసిన రోజులు ఉన్నాయన్నారు. భారాస పార్టీ అధికారంలోకి రాగానే సిఎం కేసీఆర్ ప్రతి ఇంటికి నీళ్లు,24 గంటల విద్యుత్తును ప్రజలకు ఎలా అందిస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణ ఉద్యమానికి మద్దతు తెలిపిన గ్రామాలు ఖాజాపూర్, ఖాజాపూర్ తండాలని, నేను ఎమ్మెల్యేగా కాకుండా మీ ఇంటి ఆడపడుచుగా భావించాలన్నారు. అంతకుముందు కుమ్మరిపల్లి ఖాజాపూర్ మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఖాజాపూర్ తండాలో గిరిజన వేశాదరణ ధరించి తండావాసులతో నృత్యాలు చేశారు. మదూర్‌లో భోనాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. రామాపల్లిలో బోనం ఎత్తుకున్నారు.

**బిఆర్ఎస్‌లో చేరికలు...**

ఖాజాపూర్ తండాకు చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీ ఖండువా కప్పుకున్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి, ఇతర పార్టీల నాయకులు, యువకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీలు యాదగిరి, ప్రసాద్‌గౌడ్, శివకుమార్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, నాగలక్ష్మీ,బాలమణి,నర్సమ్మ,పోచయ్య,జంకు,నాయకులు రమణ, కుమార్‌గౌడ్, ఎకె గంగాదర్‌రావు, ఉపేందర్‌రెడ్డి, కుంట నరేష్, తీగుళ్ల స్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, సుధాకర్, బాగారెడ్డి, లాల్యా నాయక్,గోపాల్,పోతరాజు రాజు,కుమ్మరి మహేష్, లాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.


బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే


వంశీచందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ అసమ్మతి నాయకులు

## కాంగ్రెస్ నేత వంశీచందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో వివక్షచూపి తనకు అనుకూలమైన వ్యక్తికి టికెట్టు ఇప్పిచ్చినందుకుగాను అసమ్మతి నాయకులు పార్టీ కార్యాలయం ఎదుట శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో తన సమీప బంధువైన ఆవుల రాజిరెడ్డికి ఇప్పించాడని వారు పేర్కొన్నారు. సునీతారెడ్డి కోవర్టు అయినా రాజిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు ఏలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధిష్ఠానం అభ్యర్థిని మార్చి పార్టీ పటిష్టతకు పాటుపడిన వారికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి కి ముడుపులు ముట్టజెప్పి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు పొందారని వారు ఆరోపించారు.మరో వ్యక్తి అవకాశం ఇచ్చి రెబల్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలుపుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్,రుస్తుంపేట సర్పంచ్ విజయబాస్కర్‌రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్,ఎన్ఎస్‌యుఐ నాయకులు భరత్‌గౌడ్, నాయకులు ఉదయ్‌కుమార్, సంగసాని నర్సింగరావు, నరేశ్, బోగ శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల యువకులు..

**దౌల్తాబాద్, నవంబర్ 3 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ యువకులు వివిధ పార్టీల నుంచి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో యువకులకు పెద్దపీట వేసి సముచిత స్థానం, ఉద్యోగాలు,ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.వచ్చే కాంగ్రెస్ ప్రభ్వుంలో కొడంగల్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా గజ్వేల్,సిరిసిల్ల,సిద్దిపేట ఏ విధమైన అభివృద్ధి జరిగిందో అంతకు రెట్టింపు అభివృద్ధి కొడంగల్ నియోజకవర్గంలో చూస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొటం రాములు,అంజలిగారి నరసింహులు,ఆవిటి నరసింహులు,పొట్ట మల్లేష్,పొలం సందీప్,యువకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

## నేడు నర్సాపూర్‌లో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

### హజరుకానున్న హోం మంత్రి మహమూద్ అలీ

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** నేడు(శనివారం) నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీమొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ ఆత్మీ సమ్మేళనానికి నర్సాపూర్ నియోజకవర్గంలోని ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మత్ అలీ, షేక్ హుస్సేన్, లాయక్, ఇబ్రాహీం,మహ్మద్ సలీం, అంజద్, షౌకత్ అలీ, మైనార్టీలు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**నిజాంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడివో జగదీశ్వర్, ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి సతీష్ వ్యవసాయ శాఖ ప్రభుత్వం వర్షాకాలం పంటలకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వెటర్నరీ, విద్యుత్, మిషన్‌భగీరథ, వైద్య శాఖల అధికారులు వారి వారి శాఖల వివరాలు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్దరాములు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు వారి సమస్యలపై సమావేశంలో వివరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటీసీలు, అధికారులకు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అందె ఇందిరా కొండల్‌రెడ్డి, ఎంపీడిలో జూనియర్ అసిస్టెంట్ వినయ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమరసేనారెడ్డి, సొసైటీ చైర్మెన్లు బాపురెడ్డి, అందె కొండల్‌రెడ్డి, సర్పంచులు అనిల్, అరుణ్, చంద్రవర్ధిని, ఎంపిటిసీ లహరిరెడ్డి, సురేష్, భాగ్యలక్ష్మి, లలిత, కో ఆప్షన్ గౌస్, మిషన్ భగీరథ ఎఈ బిక్షపతి, ఐసిడిఎస్ లక్ష్మి, వెటర్నరీ డాక్టర్ సుధాకర్, విద్యుత్ ఏఈ గణేష్, వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం : రాజ్యలక్ష్మి

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి, హుస్నాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ను కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, విమర్శిస్తే చూస్తు ఊరుకోమని నేషనల్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తాము చేసిన పనులు, చేయబోయే హామీలు చెప్పుకుంటూ ఓట్లు అడుక్కోవాలి కానీ మితిమీరి ప్రవర్తిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకుండా ప్రత్యక్ష దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బిఆర్ఎస్‌పార్టీ అధికార ప్రతినిధులు, ఎంపిపి లకావత్ మానససుభాష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, పార్టీ మండల అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డి, చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్శరాములు, బల్లునాయక్‌తండా సర్పంచ్ రజిత, మాలపల్లి సర్పంచ్ మల్లయ్య, మాజీ జడ్పిటిసి భీల్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేసిన ఆరోపణలపై బిఆర్ఎస్ గిరిజన నాయకులు మండిపడ్డారు. శుక్రవారం అక్కన్నపేటలో వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌గౌడ్ విద్యార్థి సంఘం నాయకులుగా ఉన్నప్పుడు చేసిన హత్యా రాజకీయాల గురించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అందరికి తెలుసని 2014 వరకు ఎంపిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశావని ప్రశ్నించారు. అందుకే 2014, 2018 అసెంబ్లీ, ఎంపి ఎన్నికల్లో ప్రజలు ఓడించారని చెప్పారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకుంటే తండాలలో ప్రచారానికి తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మాజీ జడ్పిటిసి మాలోతు రాంచంద్రర్‌నాయక్, ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతి నాయక్, లంబాడి హక్కుల పోరాటసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్, నాయకులు సత్యంనాయక్, కృష్ణనాయక్, వీరన్ననాయక్, తిరుపతినాయక్, మాలోత్ మోహన్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, జవహర్‌లాల్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, సుమన్‌నాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నేషనల్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి


కిషన్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వాహనం తనిఖీ

**మనోహరాబాద్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకాల్ జాతీయ రహదారిపై ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద బీజేపీ కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది శుక్రవారం తనిఖీ చేశారు. హైదరాబాద్ నుండి పార్టీ పార్టీ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి వెళ్తున్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, తూప్రాన్ ఏఎస్ఐ లక్ష్మీ, పోలీసులు పాల్గొన్నారు. ఈ తనిఖీకి కిషన్‌రెడ్డి సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ వైపే ప్రజలు : శాసనమండలి వైస్ చైర్మన్



మాట్లాడుతున్న శాసనమండలి వైస్ చైర్మెన్ బండ ప్రకాష్

**రామాయంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని శాసనమండలి వైస్ చైర్మెన్ బండా ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రామాయంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు ఇస్తూ, వ్యవసాయ రంగానికి నిరంతరం విద్యుత్ అందిచడంతో గతంలో ఎప్పుడు లేని పంటలు రాష్ట్రంలో పండుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజెపి నాయకులు మాటలను తెలంగాణ సమాజం నమ్మడం లేదన్నారు. మోసపూరిత హామీలు ఇస్తూ ఎన్నికలలో లబ్దిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ బరోసా పేరుతో ఇంటింటికి తిరుగుతామన్నారు. మెదక్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మెదక్ గొర్రెల పెంపకం దారుల సహకారం సంఘం అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, మానెగల్ల రామకిష్టయ్య, పుట్టి అక్షయ్‌కుమార్, మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

## బిసి, దళితబంధు ఎవరికిచ్చారు ?

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో బీసీ బంధు, దళిత బంధును ఇచ్చామని ఎమ్మెల్యే పద్మారెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మిర్జాపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 29 గ్రామాలుంటే కేవలం 2 గ్రామాలో దళితబంధు ఇచ్చారని, రెండు పడుక గదుల ఇండ్లు, కామారం, మిర్జాపల్లి గ్రామాలలో తప్ప ఏ ఒక్క గ్రామానికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. బీసీ బంధు పథకం అన్నదమ్ముల మద్య చిచ్చుపెట్టి, ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ సర్పంచులకు వారికి నచ్చిన వారికి మాత్రమే బీసీ బంధును అందించారని, గజగట్లపల్లిలో,బీసీ బంధు, ఎవరికిచ్చారు మి పార్టీ సర్పంచును అడిగి తెలుసుకోవాలన్నారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే నియోజకవర్గంలో అభివృద్ది శూన్యం అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యాలయాలను సిద్దిపేటకు తరలిస్తుంటే ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ భారీ మెజార్టీతో నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మిర్జాపల్లి, శేరిపల్లి గ్రామస్తులు పట్టణ మాజీ సర్పంచి శ్రీమన్నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు మైనంపల్లి రంగారావు, గంగా నరేందర్,ప్రభాకర్, మనోజ్, సాయిలు, గోవర్ధన్, రామచంద్రం, మల్లేశం,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## చికిత్స పొందుతూ యువ రైతు మృతి

శివ్వంపేట, నవంబర్3 ప్రభాతవార్త: శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన యువ రైతు పైనం నవీన్ (32) ఆర్థిక ఇబ్బందుల వల్ల మూడు రోజుల క్రితం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఆత్మహత్యకు యత్నించి హైదరాబాద్ నగరంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నవీన్ గురువారం రాత్రి మృతి చెందడం జరిగింది. అందరిలో కలుపుగోలుగా ఉండే యువరైతు నవీన్ చనిపోయిన విషయం తెలియగానే మండల కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మృతుడు పైనం నవీన్ మిత్ర బృందంతో కలిసి సంతాపం తెలుపుతూ నవీన్ జవహర్ అంటూ శివ్వంపేటలో ర్యాలీ నిర్వహించారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అనేక మంది మృతుడు యువ రైతు నవీన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. విషయం తెలియగానే అప్పటికప్పుడే శుక్రవారం మధ్యాహ్నం ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దశంకరంపేట మండల పరిధిలోని బూర్గుపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన నీరుడి మోహన్ (32) సోదరుడు నర్సింలుతో కలిసి బూర్గుపల్లి శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీరుడి మోహన్ మృతి చెందాడని ఎస్ఐ వివరించారు. మృతుడి తండ్రి లక్ష్యయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త:** 161వ జాతీయ రహదారిపై పెద్దశంకరంపేట మండల శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన అల్లాపూర్ భీమరయ్య (40) పెద్దశంకరంపేట ప్రాంతంలో వరి కోసే యంత్రం హార్వెస్టర్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో పట్టణ శివారులోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించామన్నారు. మృతుడి బంధవులు విషప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిఏపారు.



శ్రీరాంపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు

## రాష్ట్రంలో రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జహంగీర్**

**ములుగు, నవంబర్ 3(ప్రభాతవార్త):** ప్రతిపక్షపార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా అధికారంలోకి రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీరాంపూర్, దాసర్లపల్లి గ్రామాల్లో ఉపసర్పంచ్ దాసరి స్రవంతి కనికేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, పార్టీ ప్రధానకార్యదర్శి కుక్కల బాబుగౌడ్, మైనార్టీ రాష్ట్ర యూత్‌విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గణేష్‌గుప్తతో కలిసి ఆయన మాట్లాడుతూ ములుగు మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు కెసిఆర్‌కే ఓటు అని తీర్మానం చేయడంపట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఏఎంసి వైస్‌చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, నాయకుడు చికెన్ బాల్‌రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము నవీన్, మండల మహిళా అధ్యక్షురాలు అక్షితరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, ఏనుగు బాపురెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్, స్వామి, సుదర్శన్, చంద్రశేఖర్, రాజు, రాములు, కృష్ణ, ప్రవీణ్, శంకర్, వెంకటేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### మా పెద్ద కొడుకు కెసిఆర్ బాగున్నాడా?

**-మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో క్యాసారంకు చెందిన ఓ అవ్వ**

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** మా పెద్ద కొడుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బాగున్నాడా అని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన ఓ అవ్వ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని అడిగింది. దీంతో రాజమౌళి అవ్వతో ఆప్యాయంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమెను కోరారు. మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, సిఎం కెసిఆర్ కృషితో గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందంజలో ఉందన్నారు. మరోసారి సిఎం కెసిఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాడని, అందరికి సిఎం కెసిఆర్ అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నారన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌కు అండగా నిలిచి గెలిపించుకుందాం



బొబ్బాయిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఇక్కడి ప్రజల 30 ఏళ్ల కల నేరవేర్చి మండలాన్ని ఏర్పాటు చేయించిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలుద్దామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ ప్రజలను కోరారు. శుక్రవారం బొబ్బాయిపల్లి, రాముని‌పల్లి గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి వారు మాట్లాడారు. రైతులకు అండగా ఉన్న బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. మతతత్వ బిజెపి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతుల పండించిన పంటలు కొనుకోలు చేయకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన బిజెపిని తరిమి కొట్టాలని సూచించారు. అన్ని మతాల, కులాలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకొని కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొల సద్గుణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు కిరణ్ కుమార్‌చారి, బచ్చలి మహిపాల్, దశరథం, కనకయ్య, పావని కనకరాజు, ఎంపిటిసిలు హరిత సంతోష్‌రెడ్డి, భూములుగౌడ్, సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, అకుల భద్రప్ప, తూం మహేందర్, ఐలం శివ దేవి నర్సింలు, యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఉపేందర్, ఐలయ్య, మిట్టపల్లి రుషి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుకునూరుపల్లి మండల కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించారు

### అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు



వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిన బందారం నాయకులు

**కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** శుక్రవారం ఎంపిపి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య ఆధ్వర్యంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బందారం గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు గంగుల నరేష్ యదవ్, మిట్టపల్లి రాజు, గొట్ట ప్రభాకర్, మోత్కు మహేష్, దుద్దెడ అజయ్, దండ్ల భాను, కెమ్మెర ప్రశాంత్, పుల్ల నవీన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్దని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగాధర్, ఉప సర్పంచ్ బట్ట వెంకటేష్, దర్గా సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, నాయకులు గొట్టె ఐలయ్య, దుద్దెడ ఎల్లగౌడ్, అత్మ కమిటీ డైరెక్టర్ చిరంజీవి, నీల వెంకటేష్, గుర్రాల రామస్వామి, పల్లె మల్లయ్య, చింతల యాదగిరి, గణేష్, బాల్‌రాజు, మహేష్, వినేష్, కనకయ్య, వరుణ్, కర్ణాకర్, రమేష్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి వీరన్నయాదవ్ రాజీనామా

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకులు మేకల వీరన్నయాదవ్ శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన పత్రాన్ని పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు, మలిదశ తెలంగాణ ఉద్యమం ఎంతో మంది ప్రాణత్యాగాల వల్ల సాధించుకున్న తెలంగాణలో 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా, కనీసం నిరుద్యోగులకు ఉద్యోగాలు కేటాయించలేకపోయారని బిఆర్ఎస్ పాలనలో ధనవంతుడు ఇంకా దనవంతుడు అయితే పేద వాడు ఇంకా పేదవాడుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బిఆర్ఎస్ పార్టీతో రాష్ట్రం అభివృద్ధి జరగదనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు.

### ఉపాధి దక్కిన విద్యార్థికి ఎంఈవో ప్రశంసలు

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :**

పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థి ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సీనియర్ సెకండరీ రిక్రూట్‌మెంట్ ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన బద్దిపడగ మహేశ్వర్‌రెడ్డిని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవిందర్, పాఠశాల డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్‌లతో కలసి శాలువాతో సత్కరించడంతో పాటు పుష్పగుచ్ఛం అందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను ఎదుర్కోలేక తోక ముడిచిన ప్రతిపక్ష పార్టీలు

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో సిఎం కెసిఆర్‌ను ఎదుర్కోలేక ప్రతిపక్ష పార్టీలు తోక ముడుచుకున్నాయని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెంటూర్, సామలపల్లి, మైలారం, చౌదరిపల్లి, శేరిపల్లి, జబ్బాపూర్, మాదారం, గిర్మాపూర్ తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి బ్రతుకు దుర్భరంగామారిందని, నిత్యావసర సరుకుల ధరలు అదుపులేకుండా పోయినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలుయాదవ్, ఎంపిపి లతారమేష్ గౌడ్, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, మాజీ జెడ్‌పిటిసి పోచయ్య, ఎంపిటిసిలు శ్యామల షాదుల్లాగౌడ్, సజనిత బిక్షపతిరెడ్డి, జయమ్మ భీంరెడ్డి, సర్పంచ్‌లు మంజుల కృష్ణ, నారాయణ, లలిత శంకర్‌గౌడ్, గ్రామాల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాజు, సత్యనారాయణ, భాస్కర్, ఆగయ్య, నేతలు రాఘవరెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, జయరాములుగౌడ్, లచ్చిరెడ్డి, భాస్కర్‌గౌడ్, పడిగె రాజు, డాక్టర్ గణేష్, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కోనాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్

### సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి : మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ కృషితోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కోనాపూర్, దాతర్‌పల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో మాదాసు శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మవద్దని, సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయమని, ఈ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ జేజల వెంకట్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణా గౌడ్, రైతు సమన్వయ సమితి సభ్యుడు పండరి రవీందర్‌రావు, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, వెంకటనర్సింహారెడ్డి, రమేష్ గౌడ్, భీమప్ప, కనకయ్య, శ్రీనివాస్, మురళి, రవి, సాయి పాల్గొన్నారు.

### రఘునందన్‌రావుతోనే దుబ్బాక అభివృద్ధి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మిరుదొడ్డి, నవంబర్ 3, ప్రభాతవార్త :** బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రఘునందన్ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. రఘునందన్‌రావు గెలిచిన తర్వాతనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, స్వామి, భూపాల్‌రెడ్డి, కుమార్, సంజీవ్, రాజు, కరుణాకర్, సదానందరెడ్డి, బాలకిషన్, కనకరాజు, చంద్రకుమార్, లింగం, రాములు, మహేందర్, భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ మండలంలో పర్యటించిన ఈటల

**మర్కుక్, నవంబర్ 3 (ప్రభాతవార్త):**

మండలపరిధిలోని గణేష్‌పల్లి, అంగడి కిష్టాపూర్, చేబర్తి, నర్సన్నపేట, ఎర్రవల్లి, గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి, మర్కుక్ గ్రామాల్లో శుక్రవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పర్యటించగా బిజెపి శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం మర్కుక్‌లో పలు కాలనీల్లో ఈటల పర్యటించగా మహిళలు, బిజెపి శ్రేణులు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం తెలిపారు. తదనంతరం బిజెపి మండల పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం అధర్మం మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ధర్మమే గెలుస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజలు కెసిఆర్‌కు తగిన బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వంద కెసిఆర్ జేజమ్మలు వచ్చినా గజ్వేల్‌లో బిజెపి గెలుపు అడ్డుకోలేరని తెలిపారు. సిఎం కెసిఆర్ టక్కుటమారా విద్యలు అందరికి తెలుసని, ఏమిచ్చినా తీసుకోవాలని, ఓటు మాత్రం కమలం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, నాయకులు రాజేందర్‌సింగ్, సత్యనారాయణ, భాస్కర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈటల రాజేందర్



పత్తి చేనులో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు

### బిఆర్ఎస్ నేతల వినూత్న ప్రచారం

**జగదేవ్‌పూర్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా పత్తి చేళ్ళలో పనిచేస్తున్న మహిళల వద్దకు వెళ్లి వినూత్నంగా సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి కెసిఆర్‌ను మూడోసారి సిఎంని చేయాలన్నారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల ఎన్నికల ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగని ఐలయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, నాయకులు బుద్ద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం



కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ 30 ఏళ్ల నుంచి ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు పెర్క పర్శరామ్, మల్లిగారి యాదగిరి అన్నారు. ఈనెల 11న హైదారాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11న నిర్వహించే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని మోడీ విచ్చేస్తున్నారని తెలిపారు. సభను విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ, మాదిగ ఉప కులాల కుటుంబాలలో వెలుగులునిండుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటికి తాళం వేసి తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దమాతరి బాబు, మైస రాములు, ముంద్రాతి కృష్ణ, ముక్కపల్లి రాజు, పవన్ కళ్యాణ్, జేరిపోతుల లక్ష్మణ్, పిన్నింటి శ్రీహరి, కందికట్ల రాజు, లింగంపల్లి రాకేష్, పెర్క ప్రశాంత్, రమేష్, కర్ణాకర్, మహేష్, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి నేతల మాటలు నమ్మొద్దు

**బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు**

మర్కుక్, నవంబర్ 3 (ప్రభాతవార్త): ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న కెసిఆర్ పాలన కావాలా లేక అవినీతి మత కల్లోలాలు సృష్టించే పార్టీల పాలన కావాలా తేల్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భవానందపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగరాజుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కెసిఆర్ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమం అందించామని, బెదిరింపులు, పైరవీ వంటి దందాలకు తావులేకుండా నేరుగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని, గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారంలోకి వస్తే మత కల్లోలాలు, దళారీ, అవినీతి వ్యవస్థ మళ్ళీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరిపంతులు, ఆయా శాఖల డైరెక్టర్లు రాందాస్, పత్తి బాబు, సంతోష్‌రెడ్డి, ప్రవీణ్, తుమ్మల కనకయ్య, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, కరుణాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భవానందపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : సిఐ



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):**

ఈనెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం శుక్రవారం రిమ్మనగూడ, అక్కారం, శ్రీగిరిపల్లి గ్రామాలలో గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జాన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు ఓటుహక్కును వినియోగించు కోవాలని సూచించారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకుపాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ప్రశాంత మైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని, పోలింగ్ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుంద న్నారు. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసినా అడ్డుకోవద్దని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని, మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయమని సూచించారు.

అలాగే నియోజకవర్గంలో ఉన్న క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పారా మిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అదనపు సిఐ రంగ కృష్ణ, ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ పర్శరాములు పాల్గొన్నారు.

### నేడు వెంకటేశ్వరాలయంలో సిఎం కెసిఆర్ పూజలు

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలోఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ప్రతి ఎన్నికల ముందు కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సిఎం కెసిఆర్‌కు ఆనవాయితీ. ఈసందర్భంగా వారు నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరవుతున్నట్లు తెలిసింది.

### విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** మెడ్‌సిటి హస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం లకుడారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, కంటీ, చెవి, ముక్కు, గొంతు, వరి బీజము, గడ్డలు, కంతులు, థైరాయిడ్, గర్భ సంచి, కుటుంబ నియంత్రణ, ఆపరేషన్లు, చర్మ వ్యాధులు, మోకాళ్లు, నడుం నొప్పులు, తదితర వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందూరి ఐలయ్య, దేవి నర్సింలు, శివ, రాము, ఈగ స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామాల్లో ధాన్యాం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిఐటియు కొండపాక మండల సహాయ కార్యదర్శి బర్మ కొమురయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రవీంద్ర నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంత మంది రైతులు వరి కోతలు కోసి 20 రోజులు అవుతుందని వెంటనే గ్రామాల్లో ధన్యాం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు మధ్య దళారులను అశ్రయించి మోసపోతారని వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించి ఆదుకోవాలన్నారు.

### కొమురవెల్లి మండలంలో...

**కొమురవెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్యాల, కిష్టంపేట, రామ్‌సాగర్, కొమురవెల్లి, ఐనాపూర్, గురువన్నపేట, తపాస్‌పల్లి గ్రామాలలో శుక్రవారం ఐకెపిఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎపిఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



బిఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అధ్వర్యంలో కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి కేవలం రాజేశ్వర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారితో పార్టీ శ్రేణులు గొల్లపల్లి అంజనేయులు, దేశెట్టి లక్ష్మణ్, గజ్జె మురళి, లింగంపల్లి రమేష్, మాసాన్‌పల్లి కృష్ణ, కడెం కరుణాకర్, లింగంపల్లి మల్లేష్, కాత బాబు, వద్లూరి బాబు, లింగపల్లి యాదగిరి, గజ్జె కిషన్, మాసాన్‌పల్లి నరేష్, రవి, కుమార్, మహేష్, తరుణ్ పాల్గొన్నారు.

### హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్న పొన్నం దంపతులు

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** శుక్రవారం హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, భార్య మంజుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తారి రవీందర్ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది యాల్ల శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు బాకం సంపత్, ఒగ్గోజు సదానందం, బోయిని సురేష్, సేచ్చ, భాస్కర్, దీకొండ ప్రవీణ్, జుమ్మాల్, ప్రదీప్, అశోక్, కిరణ్, సంపత్, అజయ్, శ్రీదేవి, రమేష్, దేవేందర్, శిశశంకర్‌గౌడ్, బాలకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపికి పలువురు రాజీనామా

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపికి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు గిరిజన సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్‌తో పాటు ఆ పార్టీ అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుధాకర్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు దాసరి కృష్ణ, పిట్టల శ్రీకాంత్, యాదగిరినాయక్, పంతుల్‌తండా బూత్ అధ్యక్షులు పూదరి పర్శరాములు, రజినీకాంత్, గట్టు వెంకటేష్ రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బిజెపి పార్టీ అభ్యర్థిని ఇంకా ప్రకటించకపోవడంతో నియోజకవర్గంలో బిజెపి గ్రాఫ్ పడిపోయిందని, నియోజకవర్గ పరిస్థితులకు అనుగుణంగా త్వరలోనే ఏ పార్టీలో చేరాలో నిర్ణయించుకుని ప్రకటిస్తామన్నారు.

### అరు గ్యారెంటీలను ప్రజలకు వివరించిన పార్టీ శ్రేణులు



ఆరు గ్యారెంటీలను వివరిస్తున్న పార్టీ శ్రేణులు

**బెజ్జంకి, నవంబర్ 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న అరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని వీరాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతిగౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ పార్టీ ప్రవేశపెట్టనున్న అరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజిరెడ్డి, హరీష్, తిరుపతిరెడ్డి, రమేష్, కర్ణాకర్‌రెడ్డి, అనిల్, వంశీ, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సంపత్‌రెడ్డి, రమణరెడ్డి పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ గెలుపునకు యువజన విభాగం సైనికుల్లా పనిచేయాలి

**పిఏసిఎస్ చైర్మన్ దేవేందర్‌రావు**



మాట్లాడుతున్న దేవేందర్‌రావు

**కోహెడ, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ యువజన విభాగం సమావేశం యువజన విభాగం మండల అధ్యక్షుడు జాలిగం శంకర్, గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి యువజన విభాగం సైనికుల్లా పని చేయాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు పదేళ్లుగా పేదలు, రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం కోహెడలోని షేర్‌బజార్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు యువజన విభాగం అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అవుల మహేందర్, అబ్దుల్ ఖదీర్, తడకల రాజిరెడ్డి, లక్ష్మయ్య, నాగరాజు, సుధాకర్, రాకేష్, కుమార్, శంకర్, సంధాని, రాజు, మహేష్, రాజేష్, అనిల్, అరవింద్, శ్రీకాంత్, రాజకుమార్, సతీష్, లక్ష్మీ నారాయణ, మహేష్‌బాబు, సంపత్, నారాయణ, సాయి పాల్గొన్నారు.

### నేడు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, నవంబర్ 3 ప్రభాతవార్త:** మండలంలో నేడు(శనివారం) కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఎన్నికలప్రచారం నిర్వహించనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి రాంపూర్ గ్రామం నుండి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం మొదలవుతుందన్నారు. కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, వసురాంతండా, అంసాన్‌పల్లి, పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్‌పూర్, కొంగోడ్, అప్పాజిపల్లి, కొల్చారం గ్రామాల్లో పర్యటన కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పోతిరెడ్డిపల్లి గ్రామంలో భోజన విరామం ఉంటుందని ఆయన వివరించారు.



గంధం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

## ఘనంగా ప్రారంభమైన ఇర్ఫాన్ అలీదర్గా ఉర్సు ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి సమీపంలోని మౌలానా అలాజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా 21 ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం సంగారెడ్డిలోని జామీయ మస్జీద్ దగ్గర నుండి గంధం ఊరేగింపు ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీదుల గుండా దర్గా వరకు చేరుకున్న అనంతరం దర్గాకు చాదర్‌లు, గంధంను సమీర్పించారు. ఈకార్యకమంలో దర్గా నిర్వాహకులు, వివిద గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం దర్గా ప్రాంగణంలో ఖవ్వాలి కార్యాక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## హత్నూరలో మాజీ జడ్పీచైర్‌పర్సన్ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజమణి

**హత్నూర నవంబరు 3, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఎ.మురళీయాదవ్ తరపున ఆయన భార్య, ఉమ్మడి మెదక్‌జిల్లా జడ్పీచైర్‌పర్సన్ రాజమణి శుక్రవారం హత్నూరలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమేతో పాటు మండల బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభుగౌడ్, నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజమని మాట్లాడుతూ సునితాలక్ష్మారెడ్డి 15సంవత్సరాలు, మదన్‌రెడ్డి 10 సంవత్సరాలు పదవులు అనుభవించినా అభివృద్ధి జరగలేదని అన్నారు.

## చిమ్నాపూర్‌లో కాంగ్రెస్ గడప గడప ప్రచారం

**-డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి**



చిమ్నాపూర్‌లో ప్రచారం చేస్తున్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలరెడ్డి

**కంది, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో శుక్రవారం డిసిసి అధ్యక్షురాలు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సతీమణి గడప గడప ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై ప్రజలకు నిర్మల రెడ్డి వివరించారు. కార్యక్రమంలో చిమ్నాపూర్ సర్పంచ్ ప్రమీల ప్రకాష్, నాయకులు బుజగం రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేష్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, చేర్యాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కందిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కంది, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం కంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సారిఖ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు వరి అమ్ముకుని నష్టాలకు లోనుకావద్దని సూచించారు. కేంద్రానికి తరలించిన ఎ గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయల క్వింటాళులకు అందచేయడం జరుగుతుందన్నారు. రైతలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని శుభ్రపరిచి ఎండబెట్టి కొనుగులో కేంద్రానికి తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణణ అధికారిణి కృష్ణవేణి, బి ఆనందం, సీఈఓ శ్రీధర్‌రెడ్డి, రైతులు శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

**-మెదక్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్**

**అల్లాదుర్గం, నవంబరు 3, ప్రభాతవార్త:** రైతులు తాము ఆరుగాలం కష్టించి పండించిన వరి ధన్యాన్ని వరి కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకుని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని మెదక్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్‌లో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని మద్య దళారులకు వక్రయించుకుని ఆర్థికంగా నష్టాలకు గురికావద్దని సూచించారు. ఏపిఎం ఎం నాగరాజు, బాబురావు, పంచాయితీ కార్యదర్శులు వెంకట్, ప్రియాంక, ఏఈఓ నవీన్, అమృత్, సిఏలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్లు నిల్

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున జరుగనున్న శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని శుక్రవారం నుంచి ప్రారంభమైన ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేసన్‌ల స్వీకరణ ఆరంభం అయినా శుక్రవారం అభ్యర్థుల నుంచి నామినేషన్‌లు రాలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్‌లు వేయలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్‌లను స్వీకరిస్తామన్నారు.

## అసత్య ప్రచారాలు చేస్తే అడ్డుకుంటాం

**-జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి**

**పాపన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మెనిఫెస్టోపై బిఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే వారి ప్రచారాన్ని అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ప్రభాకర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రైతులకు ఎకరానికి ఏడాదికి 15వేల ఇస్తామని చెబితే మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిలు రైతు ఒక్కరికి ఎన్ని ఎకరాల భూమి ఉన్నా 15వేల ఇస్తారని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎకరానికి 15వేల రూపాయల చొప్పు రైతులకు పంట పెట్టుబడిని అందిస్తామన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ మెనిఫేస్టోను చదివాలని హితువు పలికారు. అబద్దాలు ఆడటం బిఆర్‌ఎస్‌కు అలవాటని, ఇకనుంచైనా అబద్దాలు ఆడటం మానుకోవాలని ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం కెసిఆర్

**మద్దతు ప్రకటించిన తెల్లాపూర్ కురుమ,విశ్వకర్మ సంఘాలు**



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 3, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి గూ డెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తామని తెల్లాపూర్ కురుమ, విశ్వకర్మ సంఘాల నాయకులు ప్రకటించారు. శుక్రవారం తెల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కురుమ, విశ్వకర్మ సంఘాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన నాయుకుడు సిఎం కేసిఆర్ ఒక్కరే అని గుర్తు చేశారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో అన్ని కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు నిర్మించడంతో పాటు ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కౌన్సిలర్లు శ్రీశైలం, నాగరాజు, శ్రీపాల్, లచ్చిరాం, బాబ్జి, జ్యోతి శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు గట్టుపల్లి మల్లేష్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి నేత ఢిల్లీ వసంత్

## రాజకీయంగా సమాధి చేసినా సామాజిక ఉద్యమాన్ని వీడను

**విలేఖరులతో ఢిల్లీ వసంత్**

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** శాసన సభ్యుడిగా పోటీ చేసే అవకాశం లేకుండా రాజకీయంగా సమాధి చేసినా సమాజిక ఉద్యమాన్ని వీడేది లేదని, చెరుకు రైతులు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని భారతీయ జనతా పార్టీ నాయకులు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ నాడు ఎల్గోయి రైతు చాకలి దశరథ్ ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులు నేడు కూడా కొనసాగుతండటంతో జహీరాబాద్‌లో చెరుకు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి దశరథ్ సమాది వద్ద రాత్రి నిద్ర, జాగరణ చేశానన్నారు. గతంలో గీతారెడ్డి తనను రాజకీయ లబ్దికోసం తన సేవలను వాడుకుని వదిలేసిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన తనను కేసిఆర్ కుటుంబం అవమానం చేసిందని వాపోయారు. చాట్ జిపిటి టెక్నాలజీతో కేసిఆర్‌ను తెలంగాణ జాతిపితగా చేసిన ఆలోచన తనలేదనని, బిఆర్‌ఎస్ పార్టీని ఉత్తర భారత దేశంలో విస్తరణకు ప్రయత్నం చేసిన తనను పార్టీలో ఉన్నప్పుడు కేవలం మార్కెట్ కమిటీ అనే ప్రస్తావనతో తీరని అన్యాయ చేసిందని వాపోయారు. పట్టణంలోని నిరుద్యోగుల కొరకు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుకు రాగా ఇక్కడైతే లేకపోవడంతో వెనక్కి వెళ్లారని, విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. తాను బిజెపిని వీడే ప్రసక్తి లేదని, ఎమ్మెల్యేగా పోటీ చేసే విషయం త్వరలోనే తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజలు, రైతుల కొరకు నిరంతరం తన వంతు ఉద్యమిస్తూనే ఉంటానన్నారు.

## ధరణి వచ్చి పేదల కొంప ముంచింది

**-ఉద్యోగాలు రాక 30 లక్షల మంది యువత ఉరితాళ్ళకు బలి**

**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్**



చాట్లపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**జగదేవ్‌పూర్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ధరణితో పేదల భూములు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాక పేద రైతుల కొంప ముంచిందని బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండే ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి సాధించలేదని, మత్తుకు బానిసలై ఎంతోమంది ఆడపడుచుల పుస్తెలతాళ్ళు తెగి నిరాశ్రయులవుతున్నారని అన్నారు. వందల కోట్ల భూములను అమ్ముకొని రియల్ దందా చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తారని అన్నారు. అదేవిధంగా ఒక ఇంట్లో రెండు ఆసరా పెన్షన్లు అందిస్తామని, సొంతింటి కలను నెరవేరుస్తామని, రాష్ట్రంలో ఆరు నెలలకు ఒకసారి ఉద్యోగ నోటిఫికేషన్ వేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

**అడుగడుగునా ముదిరాజ్‌ల బ్రహ్మరథం**

కొండపోచమ్మ ఆలయం నుండి ప్రచారం ప్రారంభించిన ఈటల రాజేందర్‌కు తీగుల్‌నర్సాపూర్, చాట్లపల్లి, మునిగడప, గొల్లపల్లి, జగదేవ్‌పూర్ గ్రామాల్లో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళలు, యువకులు, మత్స్యకారులు పూలు వెదజల్లుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మేనిఫెస్టో సభ్యులు కప్పర ప్రసాద్‌రావు, జగదేవ్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, బిజెపి నాయకులు కుడిక్యాల రాములు, కొంతం సుధాకర్, చంద స్వామి, దాసరి ఐలయ్య, బాలకిషన్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి

## బిజెపి టికెట్‌పై పార్టీ అధిష్టానం ఆలోచించాలి

**మాజీ ఎమ్మెలే ఎం.విజయపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్, నవంబర్ 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ బిజేపీ పార్టీ నుంచి సంగప్పకు టికెట్ కేటాయింపుపై బిజేపీ ఆధిష్టానం పునరాలోచించాలని నారా యణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ ఖేడ్‌లో ఆయన స్వగృహంలో ముఖ్యన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ పార్టీలో కష్టపడే వారికి కాకుండా హైదరాబాద్‌లో ఉంటూన్న సంగప్ప చుట్టపు చూపుగా వచ్చి పోయో వారికి నారాయణఖేడ్ బిజేపీ పార్టీ టికెట్ కేటాంయించడం ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు. బిజేపీ పార్టీ ఎన్ని కార్యక్రమాలు నిర్వహించిన తాము పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేసిన కూడా ఆదిష్టానం గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. నారాయణఖేడ్ నియోజవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 288 పార్టీ కమిటీలు నిర్వహించామని అన్నారు. ఇప్పటికైనా ఆధిష్టానం సోమవారంలోగా బిజేపీ పార్టీ టికెట్ విషయంలో పునరాలోచన చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారుతిరెడ్డి, రామకృష్ణపాటిల్, మాజీ ఎంపీటీసీ సురేష్, కోనం విఠల్, మోహన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్‌రెడ్డికి కాలనీ సంఘాల మద్దతు

**-బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**



ఎమ్మెల్యేకు మద్దతు పలుకుతున్న కాలనీల సంక్షేమ సంఘాలు

**రామచంద్రాపురం, నవంబరు 3, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాగస్వాములు అయితే పరిపూర్ణత సాధ్యమవుతుందని ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో ఉరకలేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, మల్లికార్జున్‌నగర్, శ్రీ సాయినగర్ కాలనల్లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ వి భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాములు తన అనుచరులతో బిఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. ఆయా డివిజన్‌ల పరిధిలో కొనసాగిన అభివృద్ధిని ప్రస్తావించారు. ఎన్నికలు ముగిసాక అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు అందించనున్నామన్నారు. మల్లికార్జున్‌నగర్ సంక్షేమ సంఘం, శ్రీ సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ అంజయ్య యాదవ్, బిఆర్‌ఎస్ నాయకులు, ప్రాంతాల సంఘం డైరెక్టర్లు పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్ విజయ్‌పాల్‌రెడ్డికి కేటాయించాలి

**-బిజెవైఎం మండల అధ్యక్షులు హనుమంతు**

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసన సభ స్థానం నుంచి బిజెపి పార్టీ తరఫున పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయ్‌పాల్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని మండల బిజేవైఎం అధ్యక్షులు హనుమంతు పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ విజయ్‌పా ల్‌రెడ్డి పార్టీ అభ్యున్నతికి తన వంతు సేవలు అందించారని గుర్తు చేశారు. నారాయణఖేడ్ స్థానం నుంచి ఓ మారు ఎమ్మెల్యేగా సేవలందించిన అనుభవం విజయ్‌పాల్‌రెడ్డి ఉందని, అందుకు విజయ్‌పాల్‌రెడ్డిని ఖరారు చేయాలని సూచించారు.

**ఇంచార్జి వైద్యాధికారిగా ప్రతిభ**

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా డాక్టర్ ప్రతిభ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి పిహెచ్‌సి డాక్టర్‌గా విధులు స్వీకరించిన డాక్టర్ ప్రతిభను ఆసుపత్రి వర్గాలు ఘనంగా స్వాగతం పలికారు.



ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డికి నామినేషన్ రుసుమును అందచేస్తున్న మామిడి కుటుంబ సభ్యులు

## జగ్గారెడ్డికి నామినేషన్ రుసుమను అందించిన మామిడి కుటుంబం

**సదాశివపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసన సభ కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) కి నామినేషన్ వేసేందుకు అవసరమైన నగదును జగ్గారెడ్డి వీరాభిమాని మామిడి కుటుంబ సభ్యులు శుక్రవారం అందచేశారు. పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పట్టణ, మండల స్థాయి పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో స్వర్ణకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, జగ్గారెడ్డి ముఖ్య అనుచరులు మామిడి రాజు కుటుంబ పాల్గొన్నారు. సమావేశంలో రాజు తనయుడు మామిడి భానుతేజ గత కొంత కాలంగా విద్యను అందుకుంటూ తీరిక సమయాల్లో స్వర్ణకారుల కులవృత్తి చేసుకుంటూ వచ్చిన నగదును దాచుకుని నామినేషన్ వేసేందుకు నగదును జగ్గారెడ్డికి అందచేశారు. ఈ సదర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన కోసం డబ్బులు దాచుకుని అం దించే అభిమానులు ఉండ టం తన అదృష్టమన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షులు సిద్దన్న, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, నాయకులు కంది కృష్ణ, రాములు గౌడ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతో ష్ స్వామి, నాగేష్, రమాకాంత్ పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద కనీస సౌకర్యాల కరువు...!

**సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడ్డ ప్రజాప్రతినిధులు**



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎసిపి సతీష్

**హుస్నాబాద్, నవంబరు3, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ కేంద్రమైన సమీకృత భవన సముదాయం వద్ద శుక్రవారం ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియకు ఎన్నికల అధికా రులు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో నామినేషన్ ధరఖాస్తు ఫారం కోసం వచ్చిన ప్రజాప్రతినిధులతో పాటు విధులు నిర్వహించేందుకు వచ్చిన అధికారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసే నిబందనలు తెలుసుకునేందుకు 100 మీటర్ల దూరంలో ఒక్క అధికారిని నియమించాల్సిన రిటర్నింగ్ అధికారి ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడ్డారు. చివరకు మీడియాకు సైతం బిల్డిర్ వద్దకు రానివ్వకుండా 100 మీటర్ల దూరంలోని ఆపివేశారు. మరో వైపు కార్యాలయం వద్దన ఏర్పాటు చేసిన బందోబస్తును హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్, సీఐ ఎర్రల కిరణ్‌లు పర్యవేక్షించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎన్నికల కమిషన్ నిబందనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఏసిపి సతీష్ సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు

**-కండువాలు కప్పిన దామోదర్ రాజనర్సింహా**



కాంగ్రెస్‌లో చేరుతున్న సర్పంచ్ రంజిత్

**అల్లాదుర్గం, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ఐబి గిరిజన తండాకు చెందిన సర్పంచ్ దేవి సోత్ రంజిత్ తన అచరులు 150 మందిలో శక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. దామోదర్ రాజనరింహా శాసన సభ తలుపులు తట్టేలా మద్దతు పలుకుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఎంపిటిసి సభ్యులు జెమినీ బాయ్, బాలకిషన్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి ప్రచారం



కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ సతీమణి ప్రచారం చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** పట్టణంలోని 6వ వార్డు శివాజీ గంజ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్‌కు మద్దతు పలకాలని చంద్రశేకర్ సతీమణి ఆగం ప్రమీలు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై ప్రజలకు వివరించారు. 6 గ్యారంటీ పథకాలతో ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. బిఆర్‌ఎస్ మాయ మాటలకు ప్రజలు మరో మారుమోస పోవద్దని హితువు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజా కౌన్సిలర్లు కండెం సుజాత, తహేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** పట్టణంలోని 15వ వార్డులో ఆర్యనగర్‌లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మత్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి ప్రచారం నిర్వహించిన మాణిక్‌రావు ప్రజలకు బిఆర్‌ఎస్ మెనిఫోస్టో పత్రాలను అందచేశారు. బిఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, పార్టీ అధ్యక్షులు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# పటాన్‌చెరు ఎలక్షన్‌లో కనిపించని జోష్

## ఇప్పటి వరకు తేలని టికెట్ పంచాయితీ



ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు, శ్రీశైలం గౌడ్

**పటాన్‌చెరు, నవంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా సంచలనం సృష్టిస్తున్నాయి. తమకే ఓటు వేయాలంటే, తమకే ఓటు వేయాలని అభ్యర్థులు తీవ్రంగా పోటీ పడుతుంటారు. అభ్యర్థులు ప్రజల మధ్య ఉంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుంటారు. కానీ ఈ ప్రాంతం ఇప్పటి వరకు మామలు హడావిడి కూడ ప్రారంభం కాలేదు. లా అని అది ఆశామాషీ నియోజకవర్గం కూడా కాదు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేకంగా మీని ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం. హైదరాబాద్ శివారుకు ఆనుకొని ఉండటం విశేషం. రాష్ట్రంలోని అత్యధిక పరిశ్రమలు ఉన్న ప్రాంతంగా పేరొందిన పటాన్‌చెరు ఎన్నికల సమయంలో ఆయా పార్టీల అభ్యర్థులు విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తుంటారు. ఈ నియోజక వర్గానికి 2009 మొదటి ఎమ్మెల్యేగా అప్పటి కాంగ్రెస్ అభ్యర్థిగా నందీశ్వర్‌గౌడ్ విజయం సాధించి ప్రాతినిధ్యం వహించగా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం బిఆర్‌ఎస్ నుండి పోటీ చేసి గూడెం మహిపాల్‌రెడ్డి 2014,18 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి వరుసగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ విజయం సాధించాలని పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే ఈ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిఆర్‌ఎస్ అధిష్టానం మూడవసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి అవకాశం కల్పించగా, బిజెపి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ శాసనసభ్యులు నందీశ్వర్‌గౌడ్‌ను ఎంపీక య్యారు. ఇక ఇప్పటి వరకు కాంగ్రెస్ అధిష్టానం ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించకపోవడం గమనార్హం. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి తన హ్యాట్రిక్ విజయం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులతో భారీ స్థాయిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ గ్రామ పంచాయతీలో మైపాల్‌రెడ్డికి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దుతామని హామినిస్తున్నారు. ఇక కాంగ్రెస్ నుండి గత తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గ ఇంచార్జిగా తనదైన శైలిలో పార్టీని తన భుజాపై మోస్తూ గత ఎన్నికల్లో చివరి రోజుల్లో టికెట్ కేటాయించిన 80వేల పై చిలుకు ఓట్లను సంపాదించి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైపాల్‌రెడ్డికి గట్టి పోటి ఇచ్చిన కాటా శ్రీనివాస్‌గౌడ్ ఈ సారి కూడ టికెట్ కచ్చింగా వస్తుందని భావించినా సందర్భంలో బిఆర్‌ఎస్ మాజీ నేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్‌లో చేరడంతో టికెట్‌కి తీవ్ర పోటీ నెలకొంది.

ఇక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తనకు టికెట్ కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మద్దతుతో ప్రయత్నాలు చేస్తుండగా, నీలం మధు ముదిరాజ్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిద్దరి పోటీ మధ్య కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటి వరకు పటాన్‌చెరు నియోజకవర్గ టికెట్‌ను పెండింగ్‌లో పెట్టింది. టికెట్ కన్‌ఫార్మ్ కాకపోవడంతో ఇరు వర్గాలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఇక బిజెపి విషయానికోస్తే టికెట్ కన్‌ఫార్మ్ అయిన మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ప్రచారాన్ని మొదలు పెట్టకపోవడం గమనార్హం. కిన్ని స్థాయి బిజెపి కార్యకర్తలు నాయకులు కూడ గ్రామాల్లో ఇప్పటి వరకు ప్రచారాన్ని మొదలు పెట్టిన దాఖాలాలు కనిపించడం లేదు. ఏది ఎమైనప్పటికి బిజెపి కాంగ్రెస్ ఇలాంటి ధోరణి కారణంగా మరోసారి ఎమ్మెల్యే గూడెం మైపాల్‌రెడ్డి విజయం దిశగా అడుగులు వేస్తున్నారని, మరోసారి మైపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే జిల్లాలోనే మరో బలమైన నేతగా ఏర్పడుతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.